

# సూర్య

19వ వసంతంలోకి ...

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,6 నవంబర్ 2025

8 పేజీలు


## జగన్నాటకాలు ప్రజలు
# నమ్మే పరిస్థితిలో లేరు





- జె బ్రాండ్‌కి తోడు జేఆర్ బ్రాండ్
- వైసిపి వాళ్ళ వంకర బుద్ధి పోవాలని దేవుణ్ణి కోరుకుంటా
- అవినీతి చేసి కులం కార్డు వాడుతారా
- పార్థివ దేహాలపై చిల్లర ఏరుకునే రకం.. జోగి రమేష్
- మీడియా సమావేశంలో

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** జగన్ ఆడే జగన్నాటకాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వైసిపి నాయకుల వంకర బుద్ధి మారాలని దేవుని కోరుకుంటా నని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారంసాయంత్రంఆయనరామచంద్రపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్టంలో తుఫాన్ విలయ తాండవం చేసి అన్నదాతలు పుట్టెడు కష్టంలో ఉన్న రైతుల పరామర్శల పేరుతో జగన్ జేజేలు కొట్టించుకుంటూ.. బల ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు జే బ్రాండ్ (జగన్)కు తోడు జేఆర్ (జోగి రమేష్) బ్రాండ్ తోడైందని ఎద్దేవా చేశారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడుకునే నకిలీ మద్యం తయారుచేసి ప్రభుత్వ షాపుల్లోనే విక్రయాలు జరిపారని అన్నారు. సిట్ అధికారులు పక్కా ఆధారాలతో జోగి రమేష్ ను అరెస్టు చేశారని అన్నారు. మరోపక్క జగన్ తన వికృత శేష్టలతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గురించి మాట్లాడే నైతికహక్కుజగన్‌కు లేదన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు-లోకేష్‌లు శ్రమిస్తుంటే, ఆరోపణలు చేసేపనిలో జగన్ నిమగ్నం అయ్యారని దుయ్యబట్టారు. నిజాయితీపాలనకు ప్రజలు అండగా ఉన్నారని అబద్ధాలతో రాజకీయాలుచేసే జగన్‌కాలం ముగిసిం దని వివరించారు.రాష్ట్రానికి మంచి చేయడానికంటే అబద్ధాల ప్రచారమే ముఖ్యమని భావించే జగన్ రెడ్డి, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడేంత నైతిక స్థాయి లేదన్నారు. పాలన అంటే ఏమిటో కూడా తెలియని జగన్, నాలుగేళ్ల లోపే రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిన వ్యక్తిగా

- తరువాయి 2లో..

## లావాదేవీలు జరగని బ్యాంక్ ఖాతాలోని సొమ్మును తిరుగిపొందండి

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** "మీ డబ్బు - మీ హక్కు" నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. బ్యాంకు అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 10 ఏళ్ళు అంతకు మించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో సొమ్మును బ్యాంకులు తిరిగి ఇచ్చేయడం జరుగుతుందన్నారు. "మీ డబ్బు - మీ హక్కు" నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరిచిపోయిన ఆర్థికఆస్తులను తిరిగిపొందే అవకాశం కల్పించింద న్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు, ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమకుటుంబభవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నా రని, కొన్ని సందర్భాల్లోఈ ఆస్తులు లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు లేదా నామిని వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయన్నారు."మీ డబ్బు- మీ హక్కు" ప్రచార కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద

- తరువాయి 2లో..

## మండల సమస్యలను మంత్రి నారా లోకేష్, మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి





**ఎటపాక,మేజర్‌న్యూస్:**మంగళగిరిపార్టీ కార్యాలయం లో విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల అధ్యక్షులు నలాజాల శ్యామ్ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి మండల సమస్య లను తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను, ప్రజా సమస్యల వేదిక ఐన మీ కోసంలో పెడుతున్న పిఆర్‌జిఎస్ ల విషయంలో అధికారులు సకాలంలో స్పందించి చర్యలు తీసుకునేలా పిఆర్‌జిఎస్ సెల్ ఉండాలని, ఎటపాక మండలంలో డిగ్రీ విద్యార్థులు కళాశాల లేక పక్క మండలాల్లో చదుకునే వారి కోసం ముంపు లేని ప్రాంతంలో డిగ్రీ కళాశాల అలాగే శాశ్వత జూనియర్ కళాశాల కట్టించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

- తరువాయి 2లో..

## గిరిప్రదక్షిణ భద్రతా ఏర్పాట్లు పరిశీలన







**కాకినాడ, మేజర్‌న్యూస్ :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థాన పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న కార్తీక పౌర్ణమి గిరి ప్రదర్శన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ బిందుమాధవ్ స్వయంగా పరిశీలించారు. దేవస్థాన పరిసర ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా సమాచార ప్రసారం, సేవాదళాల నియామకం వంటి అంశాలను సమీక్షించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం ఎస్పి బిందుమాధవ్ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారికి పూజ చేసుకుని దర్శించుకున్నారు. ఈ సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా సుమారు రెండులక్షలమంది భక్తులు గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సాఫీగా గిరి ప్రదర్శన పూర్తి చేయగలిగేలా పోలీసు శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. అన్నవరం పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో అదనపు పోలీసు సిబ్బందిని నియమించారు. సివిల్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, మహిళా పోలీసు సిబ్బంది, కంట్రోల్ రూమ్ సిబ్బంది సమన్వయంతో భద్రతా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.
గిరి ప్రదర్శన సమయంలో భారీ వాహనాల ప్రవేశం నిషేధం విధించారు.

- తరువాయి 2లో..

# బాలిక కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం





**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురంలో ఒక ప్రైవేట్ స్కూల్లో 5వ తరగతి చదువుతున్న బాలిక ఆత్మహత్య చేసుకోవడం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన బాలిక కుటుంబాన్ని ఇరువురు బుధవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. బాలికను స్థానిక ఏరియా హాస్పిటల్ కు తరలించగా మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం హాస్పిటల్ కెళ్ళి బాలిక మృత దేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులకు ఓదార్పు చెప్పారు. సిర్రా రంజిత (11) ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నీతో ప్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన బాలిక తల్లి స్థానిక ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తుండగా, తండ్రి ముంబైలో మెరైన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఆ కుటుంబానికి మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంత్రి వెంట రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# మండల సమస్యలను మంత్రి నారా లోకేష్,మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి

మొదటిపేజి తరువాయి

ఆయనకు మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తదుపరి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ని కలిసి ఎటపాక మండలంలో పట్టాదారుల పేర్లను వైసీపీ వెబ్ ల్యాండ్‌లో నుండి తొలగించిన వాటిని తిరిగి పట్టాదారుల పేరున మరల తిరిగి వెబ్ ల్యాండ్ నమోదు చేయాలని, ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. మంత్రి సత్య ప్రసాద్ సానుకూలంగా స్పందించిఈ విషయాలపై జిల్లా కలెక్టర్‌తో సమీక్ష జరిపి అందరికీ న్యాయం చేస్తామని హామీఇవ్వడంజరిగింది. మంత్రి సత్యప్రసాద్ కు మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అని బీజేపీ మండల అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఫుట్ బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన తాడువాయి విద్యార్థులు



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్ :** ఫుట్ బాల్ ఆటలో రాష్ట్ర స్థాయికి మండల ంలోని తాడువాయి జడ్పీ హైస్కూల్ విద్యా ర్థులు ఎంపి కయ్యారు. ఈనెల 4వ తేదీన దేవరప ల్లిలో జరిగిన జిల్లా స్థాయిఫుట్‌బాల్ సెలక్షన్‌లోతాడువాయివిద్యార్థులు అత్యుత్తమమైన ప్రదర్శనతో అండర్ 14 గర్ల్స్ , బాయ్స్ విభాగంలో జె.కీర్తన,కె. కార్తీక్ అదే విధంగా అండర్ 17గర్ల్స్, బాయ్స్ విభాగంలో వి.లక్ష్మీ ప్రియ,జె. ఈశ్వర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వటం జరిగింది. వీరు ఈ నెల 19 నుండి 21వ తేదీ వరకు అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది.ఎంపికైన విద్యార్థులను హై స్కూల్ ప్రధానోపాధ్యాయి రాలు ఎస్‌వీఎల్ నరసమాంబ,పాఠశాల కమిటీ చైర్మన్ జల్లి వీర్రాజు బుధవారం అభినందించారు.ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు ఎంపికైన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.నాగేంద్రబాబులను అభినందించారు.

# ఏలూరులో ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే చంటి,**
**శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్,ఎస్పి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు తమ వృత్తి ధర్మం చిత్త శుద్ధితో నిర్వహించడం తోపాటు సేవా తత్పరత కలిగి ఉండటం గొప్ప విషయం అని ఈ సందర్బంగా ఏపీ డబ్ల్యు జె ఎఫ్ నాయకత్వం అభినంద నీయులని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించ్చారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపి డబ్ల్యు జె ఎఫ్) 19వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం కేంద్రం ఏలూరులో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే బడేటి చంటి,ఏఎంసీ చైర్మన్ మావుళ్ళ పల్లి పార్థసారథి,ఇలా చైర్మన్ పి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా దొండ పాడులోని బదిరుల పాఠశాలలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శు,జబీర్, వై.వి.హరీష్ అధ్యక్షతన దాతల సహకారంతో కొందరు విద్యార్థులకు వినికిడి పరికరాలు ఎమ్మెల్యే అందజేశారు. అలాగే నిత్యవసర సరుకులతో పాటు విద్యార్థులకు ఆట వస్తువులను కూడా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ జర్న లిస్ట్ సేవా గుణాన్ని కొనియాడారు.అనంతరం ఏలూరు జిల్లా కలెక్టర్ చలివేతిపాటు జిల్లా ఎస్పీ శివ ప్రతాప్ కిషోర్‌ను కార్యాలయంలో కలిసి అభినందన జ్ఞాపక యూనియన్ సభ్యులు అందజేశారు.

- రూ.50వేలు విరాళం ఇచ్చిన మిల్లు బాబు -కార్యక్రమంలోభాగంగా దెందులూరు నియోజక వర్గం నాయకులు ఆళ్ల సతీష్ (మిల్లుబాబు) బదీరుల పాఠశాలకు రూ.50వేలు విరాళం అందించారు. పిల్లలకు స్వీట్స్‌పంపిణీచేశారు.పాటశాల నిర్వాహకు లు దాతకు ఏపీ డబ్ల్యూజెఎఫ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ నాయకులు కలెక్టర్,ఎస్‌పిని కలిసి తమసంఘంకార్యకలాపాలు వివరించి బొకే, మెమేంటో ఇవ్వగావారు శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ కార్యకాలాపాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు కె.బాలశౌరి మాట్లాడుతూ గత 19సంవత్సరాల క్రితం హైదరాబాదులో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఈ సంఘాన్ని ప్రారంభించారని, వేలాదిగా హాజరైన జర్నలిస్టులను ఉద్దేశించిఈ సంఘంలో ఎంతమంది ఉన్నారా?అని ఆయన ఆశ్చర్యపోయారని తెలిపారు.

జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు.ఈ కార్యక్రమంలోమిల్లన్ ,ప్రతాప్, శ్రీనివాసరావు సత్యనారాయణ, చింతలపూడిని యోజక వర్గం అధ్యక్షులు అధ్యక్షులు కె.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాటకాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

మొదటిపేజి తరువాయి

చరిత్రలో నిలిచిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల కష్టాలు పెరిగినా, యువతకు ఉద్యోగాలు రాక పోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు హక్కులు దక్కకపోయినా జగన్ మాత్రం నాటకాలు, అబద్ధాలు,ప్రచారాలు మాత్రమే చేశాడన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలకు అండగా నిలిచిందా జగన్ పార్టీ? ఒక్క వాటర్ ప్యాకెట్ కూడా పంపించలేదని ఇదేనా ప్రజల పక్షాన నిలవడం అంటే అని ప్రశ్నించారు. జగన్ హయాంలో తొమ్మిది తుఫాన్‌లు వచ్చి రైతులు కష్టాలు పడినా తగు సహాయం చేయలేకపోయారని అన్నారు. జగన్ అండ చూసుకొని మాజీ మంత్రి జోగిరమేష్ మట్టి మాఫియా, కరోనా టైంలో అక్రమ మందుల అమ్మకాలు,అగ్రిగోల్డ్ భూముల కబ్జాలు, తాజాగా కల్తీమద్యం కేసులో పూర్తి ఆధారాలతో, జోగిరెడ్డి అతని సోదరుడు రామును అధికారులు అరెస్ట్ చేశారన్నారు.ఈకేసులో ఎ1 ముద్దాయి వాంగ్మూలంలో పూర్తి వివరాలు వెల్లడించారన్నారు. అవినీతి చేసి బీసీ కార్డు కులం వాడుకోవడం చేతగానితనమని విమర్శించారు. అవినీతి చేయడంలో మీకు మీరే సాటి.. మీకు ఎవరూ లేరు పోటీ అని మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.ఇకనైనా డ్రామాలకు తరలించకపోతే జగన్‌అండ్ కో వారికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## లావాదేవీలు జరగని బ్యాంక్ ఖాతాలోని సొమ్మును తిరుగిపొందండి

మొదటిపేజి తరువాయి

ఉన్న క్లైమ్ చేయని నిధులను గుర్తించి సరైన పత్రాలు సమర్పించడం ద్వారా సులభంగా క్లైమ్ చేసుకోవడానికి ఆర్బీఐ అవకాశం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఆర్బీఐ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ విధంగా కాకినాడ జిల్లాలో 5,72,938 వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో రూ.83.36 కోట్లు, 10048 వివిధ సంస్థల బ్యాంకు ఖాతాల్లో రూ.12.60 కోట్లు, 5,535 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బ్యాంకు ఖాతాల్లో రూ.5.26 కోట్లు ఇలా మొత్తం 5,88,521 బ్యాంకు ఖాతాల్లో రూ.101.22 కోట్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటికి సంబంధించిన వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు సరైన ధ్రువపత్రాలతో ఈకేవైసీ పూర్తి చేసి, తమ సొమ్మును తిరిగి పొందవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి సీహెచ్‌ఎస్వీ. ప్రసాద్ ఇతర బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిప్రదక్షిణ భద్రతా ఏర్పాట్లు పరిశీలన

మొదటిపేజి తరువాయి

భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. రహదారులపై వాహనాలు నిలిపివేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు.వాహనాల రాకపోక సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ సిబ్బందిని వ్యూహాత్మక పాయింట్లలో నియమించారు.గిరి ప్రదక్షిణ మార్గాలను స్పష్టంగా గుర్తించే సైన్ బోర్డులు, మార్గదర్శక సూచనలు ఏర్పాటు చేశారు.పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా భక్తులకు మార్గదర్శక సమాచారం అందిస్తున్నారు.సేవా దళాలు మరియు వాలంటీర్లు ద్వారా భక్తులకు తాగునీరు, వైద్య సహాయం, మార్గదర్శక సమాచా రం వంటి సౌకర్యాలు అందిస్తున్నారు.ఫైర్ సర్వీస్, అంబులెన్స్, రక్షణ బృందాలు తగిన సంఖ్యలో సిద్ధంగా ఉంచబడ్డాయి. అత్యవసర పరిస్థితుల కోసం కంట్రోల్ రూమ్ 24 గంటలపాటు కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం క్విక్ రెస్పాన్స్ టీమ్ సిద్ధంగా ఉంది. సీఐలు-9, ఎస్సైలు-26 మరియు సిబ్బంది 425 మొత్తం 460 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు.కార్తీక పౌర్ణమి గిరి ప్రదర్శనలో పాల్గొనే భక్తులు శాంతియుతంగా, క్రమపద్ధతిగా ప్రవర్తించాలని, పోలీసు శాఖ సూచనలు తప్పక పాటించాలని ఎస్పీ సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైన పక్షంలో భయపడకుండా సమీప పోలీసు సిబ్బంది సహాయం పొందాలన్నారు. భక్తుల భద్రత, సౌకర్యం కోసం కాకినాడ జిల్లా పోలీస్ విభాగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమములో ఏఆర్ అడిషనల్ ఎస్పి ఎస్.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి కె.వి. సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజు, ఏఆర్ డిఎస్పీ వి.శ్రీహరిరావు పాల్గొన్నారు.

# విద్యార్థుల యోగ క్షేమాలపై అశ్రద్ధ సహించను





**– రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాల పై యాజమాన్యాలు పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి ఆదేశించారు. మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా పరిశించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహల్లో, పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యారులపై పూర్తి పర్యవేక్షణ బాధ్యత యాజమాన్యం వహించాలని సూచించారు. మంగళవారం ఈ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని అదృశ్యం అయినట్లు తెలుసుకున్న ఆమె హుటాహుటిన పాఠశాలను పర్యవేక్షణ చేశారు. అదృశ్యం అయిన విద్యార్థిని వారి ఇంటికి వెళ్లిందని, మరలా పాఠశాలకు తీసుకువచ్చినట్లు యాజమాన్యం తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా యాజమాన్యం వెంటనే స్పందించాలని, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవ న్నారు. అదృశ్యమై తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థినితో మాట్లాడి చక్కగా చదువుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనకు తెలియజేస్తే పరిస్కారం చేస్తానని సూచించారు. అలాగే పాఠశాల సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులతో అనుసరించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మానసిక పరిస్థితులను బట్టి వ్యవహారించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచిగా వ్యవహారించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న ఆహార పట్టికను పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సాగాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుత పరిస్థితులు రీత్యా పాఠశాల ఆవరణలు చాలా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ విద్యార్థిపై తరగతి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పాఠశాలలో వంటశాల పరిశీలించి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించి, వారికి అందుతున్న రాయితీలపై ఆరా తీశారు. ఏకరూప దుస్తులు అందించారా ఎన్ని జతలు అందించారు, అలాగే ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా లేదా, మంచి ఆహారం అందిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మళ్ళా దుర్గాప్రసాద్, మాజీ మండలం పార్టీ అధ్యక్షులు అప్పాజీ, పుత్సల గురునాధరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు మళ్ళా బాలరామ్ అరకు టి.ఎన్.ఎస్.ఎఫ్. సభ్యులు దూడ ప్రణీత్, ఉప సర్పంచ్ పల్లాల భూపతి రెడ్డి, సీనియర్ నాయకులు ఎరుబండి రాం బాబు, ఎస్కె మస్తాన్, జనసేన యూత్ అధ్యక్షులు బి.సత్య, బి.శివరాజు, ఐటిడిపి మండల కన్వీనర్ పాము రాంబాబు, ఎంపీడీఓ కిషోర్, ఏటిడబ్ల్యూఓ జి.తులసి దాస్, ప్రధానోపాధ్యాయులు జ్యోతి లక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిర్ల జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కుడిపూడి శ్రీనివాసరావు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా కుడిపూడి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జగ్గిరెడ్డి వారిని పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నవరం గిరి ప్రదక్షిణలో భక్తుల సేవలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫౌండేషన్ సభ్యులు

**అన్నవరం,మేజర్న్యూస్ :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించిన గిరి ప్రదక్షిణలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరపున వందమంది వాలంటీర్లు సేవలందించారు. సుమారు నాలుగు లక్షల మంది భక్తులు పాల్గొన్న ఈ గిరి ప్రదక్షిణలో భక్తులకు త్రాగునీరు,మజ్జిగ పంపిణీతో పాటు మార్గదర్శకత్వం అందిస్తూ సేవలు నిర్వహించారు.భక్తుల నుండి ఈసేవలకు విశేష ప్రశంసలు లభించాయి.

ఇది ఒక్క సేవా కార్యక్రమం మాత్రమే కాదు ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందంజలో ఉండే సానా సతీష్ బాబు ప్రజా సేవ దృక్పథానికి ఇది మరో ఉదాహరణ.యువతకు సొంత ఖర్చులతో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు అందించడం,ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవడం, విదేశాలలో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా తీసుకురావడం,నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులతో పాటు వ్యక్తిగత నిధులు వెచ్చించడం, క్రీడాకారులను ప్రోత్సహించడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఆయన ముందుండి పనిచేస్తూ విశ్వసనీయ



ప్రజా సేవకుడిగా నిలుస్తున్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వారి అభిమానులు,సిబ్బంది తెలిపారు.

# శివనామస్మరణతో శైవ క్షేత్రాలు

కార్తీక పౌర్ణమి సాయంత్రంజ్వాలాతోరణం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** కార్తీక మాసంలో వచ్చిన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవ క్షేత్రాలు విష్ణు దేవాలయాలు తెల్లవారుజాము నుండి భక్తులతో కిటకిట లాడాయి. హర హర శంభో శంకర ఓం నమశివాయ అనే పంచాక్షరి నామం జపిస్తూ భక్తులు అన్ని శైవ క్షేత్రాల్లో బారులు తీరారు. సాయంత్రం ఆలయాల ముందు శివలింగ ఆకారంలో మహిళా భక్తులు సంయుక్తంగా ప్రమిదలు వెలిగించి ఆ మహా దేవుని దర్శించు కున్నారు.అనంతరం భక్తిశ్రద్ధలతోజ్వాలాతోరణ కార్యక్రమంలో పాల్గొని పరమేశ్వరుని ప్రార్థించారు.

## రాజవొమ్మంగి శివాలయంలో డీఎస్పీ ప్రత్యేక పూజలుడి ఎస్పి ప్రత్యేక పూజలు



**రాజవొమ్మంగి, మేజర్న్యూస్:**మండలంలోని రాజవొమ్మంగి, జడ్డంగి శివాలయంలను రంపచోడవరం డి.ఎస్.పి సాయి ప్రశాంత్ కుటుంబ సమేతంగాబుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయ కమిటీవారికీ మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు. పురోహితులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా డిఎస్పి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 8శివాలయం లను గుర్తించి కార్తీక మాసంలో భక్తులకు అసోకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.వాగులువద్ద భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజవొమ్మంగి ఆలయ విశిష్టత తెలుసుకొని రావడం జరిగిందన్నారు. ఎస్ ఐ.శివకుమార్ వున్నారు.అలానే ఈ రోజున రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని జ్వాలాతోరణ కార్యక్రమం నిర్వహించారు. తొలితగా గ్రామ సర్పంచ్ రమణి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తొలిసారిగా గిరి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన 'ఆర్ష విజ్ఞాన భారతి' విద్యార్థులు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరంలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండలంలో ప్రథమ స్థానంలో ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాల పిల్లలు ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ స్థానంలో వచ్చిన పోచనపెద్ది మణి హర్షిత్ రాం, కడలి సూర్య కాంతి, కడలి సూర్య హరికేష్ వారికి మం డల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో బహుమతులు అందజేశారు.విద్యార్థులను పాఠశాల ప్రధానాచార్యులు నాగేశ్వర రావు, విద్యాసాగర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందనలు తెలిపారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ముగిసిన కల్చరల్, లిటరరీ ఫెస్ట్ ఉద్భవ్ - 2025





– విజేతలకు బహుమతి ప్రధానం

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల స్టేట్ కల్చరల్ అండ్ లిటరరీ ఫెస్ట్ ఉద్భవ్–2025 కార్యక్రమం ఘనంగా ముగిశాయి. మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో మూడు రోజులు పాటు జరిగిన ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో గురుకులాల జాయింట్ కార్యదర్శి వై .వి .ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 28ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు సుమారు 980 మంది బాలబాలికలు స్టేట్ కల్చరల్ అండ్ లిటరరీ పేస్ట్ ఉద్భవ్ కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. ఇందులో41రకాల విభాగాలలో రెండు రోజులలో విద్యార్థుల పోటీలు ముగిశాయన్నారు.రాష్ట్రంలో పలు ప్రాంతాలకు చెందిన 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు వివిధ భాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గెలుపొందిన వారందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్ చింతూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. 41 ఈవెంట్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ న్యాయనిర్ణేతల మార్కులను బట్టి అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని వివిధ తెగలకు సంబంధించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకుంటూ అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈవెంట్స్ ఆర్గనైజేషన్ మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికలకు, ప్రిన్సిపాల్‌లకు, ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఇంత ఘనంగా మా పాఠశాలలో జరగడం అదేవిధంగా ఇంతమంది ఉపాధ్యాయులు సిబ్బంది, ప్రిన్సిపాల్స్ రావడం, ఈ ప్రాంత



ప్రజాప్రతినిధి రావడం నాకు చాలా సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు. మీ మీ పాఠశాలల నుండి ఎంత క్షేమంగా వచ్చారో అదేవిధంగా తిరిగి మీ పాఠశాలలకు అంతే క్షేమంగా వెళ్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని అదేవిధం గా ఇక్కడ ఏమైనా చిన్న చిన్న తప్పులు ఉంటే అందరూ పెద్ద మనసుతో మన్నించగలరని ఆయన అన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు దేశస్థాయిలో వివిధ రకాలైన ప్రతిభలను కనబరిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం రంపచోవడం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ వారి సూచనలు ఎప్పటికప్పుడు పాటించుచు విజయవంతంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం గురుకులాల జాయింట్ కార్యదర్శి వై.వి.ఎస్.ప్రసాద్ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఎంతో కృషి చేశారని అందుకు నా యొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలు, డిప్యూటీ సెక్రటరీలు మధుసూదన వర్మ, ఎం.జి. కిషోర్, నెక్స్ట్ కన్సల్టెంట్ కృష్ణారావు, శ్రీనివాస వర్మ, తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో కిషోర్ కుమార్, అన్ని ఏకలవ్య పాఠశాలలకు సంబంధించిన ప్రిన్సిపాల్స్, పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌ఎంపీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రాజమండ్రి,మేజర్‌న్యూస్ :** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆర్‌ఎంపీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పారిశ్రామిక అధికారి వాణిధర్ రామన్ సూచించారు. రాజమండ్రి అర్బన్ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీయువకులకు ట్రెండ్జ్ ఐటీ ఆధ్వర్యంలో నెల రోజులపాటు వివిధ అంశాల వారీగా ఉచితంగా అందించే శిక్షణా తరగతులను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రస్తుత బ్యాచ్‌లకు బుక్స్ మరియు బ్యాగ్స్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. త్వరలో కొత్త బ్యాచ్‌లకు రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతున్నందున, ఆసక్తి గలవారు వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు 7396610166, 7382525756 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. చిరునామా : పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎదురుగా, కోరుకొండ రోడ్, కంబాల చెరువు సమీపంలో, రాజమండ్రి అని తెలిపారు.

# హాకీ శత జయంతి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ




**కాకినాడ, మేజర్ న్యూస్ :** హాకీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన గోడ పత్రికను బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిగా వి.సతీశ్, హాకీ ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ వి.రవిరాజ్‌తో కలిసి ఆవిష్కరించారు.

హాకీ శత జయంతి ఉత్సవాలు సందర్భంగా దేశం నలుమూలల ప్రతి జిల్లాలో నవంబర్ 7వ తేదీన ఒక మెన్ హాకీ మ్యాచ్, ఒక ఉమెన్ ఓకే మ్యాచ్ జరిగే విధంగా హాకీ ఇండియా అన్ని రాష్ట్రాల హాకీ సంఘాలకు నిర్దేశించిందని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిగా వి.సతీష్, హాకీ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రెటరీ రవిరాజు తెలిపారు. దానిలో భాగంగా హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో హాకీ మ్యాచులు జరుగుతాయన్నారు. దానిలో భాగంగా కాకినాడ జిల్లాలో జిల్లా క్రీడా మండల మైదానం, కాకినాడలో ఉన్న ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్‌లో ఈ నెల 7న ఉదయం ఏడు గంటలకు సీనియర్ మహిళలు పురుషుల హాకీ పోటీలు ప్రారంభమవుతాయని, ఏడో తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఫ్లడ్ లైట్స్‌లో సీనియర్ హాకీ క్రీడాకారులు మరియు సూపర్ సీనియర్ హాకీ క్రీడాకారులుతో కలిపి ఒక మ్యాచ్ జరుగుతుందన్నారు. కావున సీనియర్ హాకీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, హాకీ కుటుంబ సభ్యులు అందరూ ఉదయం సాయంత్రం కూడా హాకీ 100 సంవత్సరాల ఉత్సవాల్లో పాల్గొన వలసిందిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## పన్ను చెల్లించని ఖాళీ స్థలాలలో జప్తు చేస్తూ కార్పొరేషన్ అధికారులు బోర్డులు ఏర్పాటు




కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరంలో అనేక ఖాళీ స్థలాల యజమానులు పన్నులు చెల్లించకపోవడంతో నగరపాలక సంస్థ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పన్నులు చెల్లించని స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శణ్మోహన్ సగిలి ఆదేశాల మేరకు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు ఖాళీ స్థలాలలో పన్ను చెల్లించకపోవుట వలన "ఈ ఖాళీ స్థలం జప్తు చేస్తున్నట్లు" బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటవరకు నగరంలోని దాదాపు 30 ఖాళీ స్థలాలలో జప్తు బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ నెల 25వ తేదీలోపు ఖాళీ స్థలాల యజమానులు తమ పన్నులు చెల్లించాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. లేని పక్షంలో, ఆ తేదీ తర్వాత పన్నులు చెల్లించని స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# స్వాతి సేవలు అభినందనీయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విశ్రాంత ఉద్యోగులకు కార్యాలయ ఉద్యోగి స్వాతి అందిస్తున్న సేవలు అభినందనీయమని ఏపీ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.పద్మనాభం అన్నారు. ఇటీవల నిర్వహించిన సంఘ 50సంవత్సరాల వేడుకలో స్వాతి అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ నెలవారీ సమావేశం బుధవారం సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు కె.పద్మనాభం అధ్యక్షతన జరిగింది. గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్వాతి, వాహన చోదకులు వీరబాబు లను ఘనంగా సన్మానించారు.ప్రధాన కార్యదర్శి టి. నూకరాజు మాట్లాడుతూ ఈహెచ్ఎస్ వైద్య పరిమితి రూ.2లక్షల నుండి రూ.5లక్షలకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అలాగే పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో భాస్కరరావు, ఇబ్రహీం, గోపాలకృష్ణ, నరసింహారావు, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

– రొయ్యల చెరువు యజమాని నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

– గుట్టుచప్పుడు కాకుండా పెద్దల సమక్షంలో సెటిల్మెంట్



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలం రమణక్కపేట శివారు అదే గ్రామానికి చెందిన మెరుగు నూకరాజు (32) రొయ్యలు చెరువు దగ్గర కూలీగా పనిచేస్తున్నాడు. చెరువుకు సరఫరా చేసే మెయిన్ లైన్ ఆగిపోవడంతో చెరువు యజమాని ఆ పనిని విద్యుత్ శాఖ సిబ్బందితో చేయాల్సి ఉండగా నూకరాజును స్థంభం ఎక్కించాడు. యజమాని నిర్లక్ష్యం, విద్యుత్ అధికారులు చొరవ లేకపోవడంతో నిండు ప్రాణం గాలిలో విగత జీవిగా మిగిలింది.

# విద్యార్థిని మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి





**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** భాష్యం స్కూల్ విద్యార్థిని రంజిత అనుమానాస్పద మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని పీ.డీ.ఎస్.యూ, ఏ.ఐ.కె.ఎమ్.ఎస్, ఐ.ఎఫ్. టీ.యూ ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామచంద్రపురం భాష్యం స్కూల్‌లో 5వ తరగతి విద్యార్థిని చిర్రా రంజిత (10) అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై పీ.డీ.ఎస్.యూ, ఏ.ఐ.కె.ఎం.ఎస్, ఐ.ఎఫ్.టీ.యూ ప్రజా సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై ప్రభుత్వం అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఏ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు వెంటపల్లి భీమశంకరం తదితరులు ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. తల్లిదండ్రులు ఈ మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో, వారు ఉంటున్న అద్దె ఇంటి ఓనర్ కుమారుడిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయనపై మాకు అనుమానం ఉందని తల్లిదండ్రులు అంటున్నారని అన్నారు. ఆయనపై కూడా దర్యాప్తు జరపాలని ప్రజా సంఘాలు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రంజిత మృతిపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని, ఉన్నతాధికారుల కమిటీతో విచారణ జరిపి, అద్దె ఇంటి వద్ద, భాష్యం స్కూల్‌లో కూడా అంతర్గత దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలు పెరిగాయని, విద్యార్థులు ఆత్మహత్యలు అరికట్టాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు చింతా రాజారెడ్డి, పీ.డీ.ఎస్.యూ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు లేకుండా ఓటు వేశారు -విద్యార్థులే ఓటర్లు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి మండలం పరిధిలో ఓల్డ్ టౌన్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగి ంది. ఈ పోలింగ్‌లో విద్యార్థులే పోటీ అభ్యర్థులు, విద్యార్థులే ఓటర్లు.

ఎవరికి ఓటు హక్కు లేకపోయిన పోలింగ్లో ఓట్లు వేశారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు, రాజకీయ లక్షణాలు కలిగి ఉండి ఎన్నికలు, ఎన్నికల ప్రక్రియ మరియు ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన కల్పించడంలో భాగంగా దేశ్ సహయోగ్ ఫౌండేషన్, సర్వ శిక్ష అభియాన్ సంయుక్తంగా ఆక్టీజన్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గుర్తింపు కార్డులతో వచ్చి మాక్ పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల ప్రచా రం, ఓటింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఇలా ఎన్నో విషయాల పట్ల అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుజాత మరియు ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, పట్టాభి, పద్మకుమారి, పద్మావతి, నాయుడు, సురేష్, సతీష్ రాజా, మణికంఠ, మూర్తి, స్రవంతి, హరిప్రసాద్,సఫీర్, కాలేషా, శివ శంకర్, ప్రశాంతి, విజయ కుమారి, ఉమా మహేశ్వరి మరియు అనిరుధ్ పాల్గొన్నారు.

# స్పటిక లింగ మహామహేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న అంబికా సమేత స్పటిక లింగ మహామహేశ్వరుని ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5వ తేదీ బుధవారం స్పటిక లింగ స్పర్శ దర్శనానికి భారీ స్థాయిలో భక్తులు పోటెత్తారు. నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కుమారుడు డాక్టర్ కందుల కృష్ణ తేజ కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరప్పాడులోని హరిహర క్షేత్రాన్ని సందర్శించారు. అక్కడ కొలువై ఉన్న మహా మహిమాన్వితమైన మహా మహేశ్వర స్పటిక లింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, ఇతర ధార్మిక కార్యక్రమాలు జరిపించారు. . కార్తీక పౌర్ణమి శివకేశవుల ఆరాధనకు అత్యంత పవిత్రమైన రోజు. ఈ పర్యటనలో ఆయన ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొనడం జరిగింది అని ఆలయ నిర్మాణ కర్త బొలిశెట్టి రామకృష్ణ తెలియజేశారు.కార్తీక పౌర్ణమి, ఆలయ వార్షికోత్సవం, మహాశివరాత్రి ఇలా ఏడాదికి మూడు పర్యాయాలు మాత్రమే స్పటిక లింగ స్పర్శ దర్శనం కలుగుతుందని మిగిలిన రోజుల్లో స్వామివారు కోనేటిలో ఉంటారని ఆయన అన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్పటిక లింగ స్పర్శ దానికి దర్శనానికి విచ్చేసిన భక్తులు ప్రక్కనే ఉన్న అన్నవరప్పాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కూడా వచ్చి స్వామివారిని దర్శించుకుని అక్కడ జరిగిన కోటి దీపాల మహెూత్సవంలో పాల్గొన్నారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి పెరవలి ఎస్ఐ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెరవలి పోలీస్ వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్నవరప్పాడు వెంకన్న ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ మరియు ఆలయ సిబ్బంది కలసి స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఏ అసౌకర్యము కలవకుండా ఏర్పాట్లు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఓసూరి బాల నాగేశ్వరరావు, పొప్పుప్పు నాగేశ్వరరావు, సూర్య నాగేశ్వరరావు, రంగనీడి కట్లయ్య, బొలిశెట్టి ప్రసాద్, ఆకుల సుబ్బారాయుడు, కర్రీ చిన్న, గటికప్పు గంగాధర్ రావు, ఓసూరి నాగేశ్వరరావు, పిండి పుల్లయ్య తదితరులు భక్తులకు కావలసిన సదుపాయాలు కల్పిస్తూ రద్దీ నియంత్రిస్తూ అన్నవరప్పాడు గ్రామస్తుల సహకారంతో చక్కటి ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనానికి స్థానికులే కాకుండా దూరప్రాంతాల నుండి కూడా ప్రత్యేక వాహనాల్లో భక్తులు తరలిరావడం విశేషం.

## 'బివిసి'లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవాశిబిరం కొమరగిరిపట్నం పంచాయతీలో నిర్వహించారు. ఈ శిబిరంలో యువతకు నైపుణ్య ఆధార శిక్షణా కార్యక్రమాన్ని సచివాలయం సెక్రటరీ సిహెచ్ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది ఎం.లలిత, బి.ప్రసాద్, ఎస్.సత్యప్రసాద్ మరియు రిసోర్స్ పర్సన్‌గా ప్రొ. కె.విజయప్రసాద్ మరియు యాదగిరి అగస్టిన్ పాల్గొని కళాశాల ఎన్.ఎస్.ఎస్? విద్యార్థులకు, గ్రామ యువతకు ఈ క్రింది అంశాలపై శిక్షణ ఇచ్చారు. సోలార్/లెడ్ రిపేపర్, వ్యర్థాల నుండి సంపద సృష్టి, తద్వారా పర్యావరణ పరిరక్షణ మరియు యువతకు ఉపాధి కల్పన విషయాలపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇంటింటికి తిరిగి ప్రజలలో అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ ఆర్ విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.టి.నాయుడు పాల్గొన్నారు.

## ఈనెల 7వ తేదీ ఆత్మ కమిటీ చైర్మన్‌ల ప్రమాణస్వీకారం

**– డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఈ నెల 7వ తేదీ శుక్రవారం నూతనంగా ఎంపికైన ఆత్మ కమిటీ (వ్యవ సాయ సాంకేతిక నిర్వహణ సంస్థ) చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమం జగ్గంపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహిస్తుండగా ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, తనయుడు జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొంటారు. గండేపల్లి మండలంలో బిసి ల నుండి బొర్రంపాలెం గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి ఏసుబాబు , మండల పరిధి ఎల్లమిల్లి గ్రామానికి చెందిన ఓసి కి చెందిన పెనుమర్తి భాస్కరరావు లను ఎంపిక చేశారు. వీరు ఇరువురు ముందుగా స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు పదవి బాధ్యతలు అప్పుజెప్పినందుకు బాధ్యతగా వ్యవహరిస్తూ అన్ని విధాల సహకరిస్తామని వారు తెలిపారు.

## నడిపల్లి గ్రామంలో ఎంఆర్జిఎస్ పనులు ప్రారంభం



**పెరవలి, మేజర్ న్యూస్ :** నడిపల్లి గ్రామ సచివాలయం నందు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 17 లక్షల గ్రాంంట్ కాగా, స్థానిక ఎమ్మెల్యే మరియు మంత్రివర్యులు అయిన కందుల దుర్గేష్ ఆదేశాలతో నవంబర్ 5వ తేదీ బుధవారం రజకుల వీధులు, ఎస్సీ,బిసి ఓసి ఏరియాలలో గల మెయిన్ రోడ్డు, ఎర్త్ వర్క్ పనులను గ్రామ సర్పంచ్ బీర సత్యవేణిరాజు,పిఆర్ఏఈ భగవాన్, జనసేన నాయకులు పూల సత్తిబాబు, చిట్టూరి వెంకటనారాయణ,సెక్రెటరీ ఎం రవిరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శాంతి కుమారిల ఆధ్వర్యంలో ఎర్త్ వర్క్ పనులు ప్రారంభించినారు,వారం రోజుల్లో సిమెంట్ రోడ్లు కూడా వేయటం జరుగుతున్నది అని సర్పంచ్ బీర సత్యవేణి రాజు మేజర్ న్యూస్‌కు తెలియజేశారు.

# గిరి ప్రదక్షిణ భక్తులకు నాగేశ్వరరావు మజ్జిగ వితరణ



**శంఖవరం, మేజర్ న్యూస్ :** వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్... అన్న సామాజిక ఉద్యమ మహాకవి గురజాడ అప్పారావు అన్ని మాటలను విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వరరావు నిజం చేస్తున్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ వరవడిలో కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నిండు పౌర్ణమి బుధవారం శ్రీసత్యదేవుని గిరి ప్రదక్షిణ సందర్భంగా సత్యదేవుని రథం వెంట పాదయాత్రగా వచ్చిన వందలాది మంది భక్తులకు శ్రేష్టమైన మజ్జిగను పంపిణీ చేసారు. శంఖవరం మండలం అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంనకు వెళ్ళే ముఖద్వారం సమీపంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న రెడ్డి వేయింగ్ బ్రిడ్జి ముందు సత్యదేవుని గిరి ప్రదక్షిణ పాదయాత్రికులకు గొర్లి నాగేశ్వరరావు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కార్యదర్శి నల్లల రామకృష్ణ, కాకినాడ జిల్లా పార్లమెంటరీ కమిటి సభ్యులు గౌతు లక్ష్మి సంయుక్తంగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. భక్తులకు ఈ ఇరువురు నేతలు, గొర్లి నాగేశ్వరరావు స్వయంగా పంపిణీ చేశారు. అల్లం, కరివేపాకు, పచ్చిమిర్చి, కొత్తిమీర, నిమ్మరసం, మంచు గడ్డలు కలిపిన చల్లటి మసాలా మజ్జిగను భక్తులు అందరికీ పిలిచి పిలిచి మరీ అందించారు. ఈ మజ్జిగ శిబిరానికి ముందు కొద్ది దూరంలో దాడిశెట్టి నర్సయ్య శ్రీధనలక్ష్మి జ్యూవెలరీ సంస్థ పులిహోర వితరణ శిబిరంలో పులిహోరను పంపిణీ చేయడం, అక్కడ కనీసం తాగునీటి సదుపాయం లేకపోవడంతో గొర్లి నాగేశ్వరరావు మజ్జిగ శిబిరం మంచి ఉపశమనంగా ఉపయోగపడడంతో ఇక్కడ మజ్జిగను సేవించేందుకు భక్తుల తాకిడి పెరిగింది. సత్య రథం ఈ మజ్జిగ శిబిరాన్ని దాటుకుని వెళ్ళిన మధ్యాహ్నం మూడు గంటల సమయం వరకూ నిరాఘాటంగా శ్రేష్టమైన మజ్జిగను పంపిణీ చేశారు. తొలుత రూ. 30,000 వ్యయంతో ఈ మజ్జిగ శిబిరాన్ని నిర్వహించాలని తలంచి ప్రణాళికాబద్ధంగా 20 మంది సహాయకుల సభ్యుల బృందంతో ఏర్పాటు చేసాక భక్తుల రద్దీకి అనుగుణంగా భక్తుల దిహార్తి తీర్చడమే ప్రధాన లక్ష్యంతో అదనంగా మజ్జిగను పంపిణీ చేయడంతో వ్యయం అంచనాలను మించింది. ఈ కార్యక్రమాల్లో కాకినాడ జిల్లా టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జనసేన పార్టీ పార్లమెంటరీ కమిటి సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు వేల్పుల నరసింహమూర్తి, మండపం జనసేన నాయకులు పోలం వెంకటరత్నం, చాగంటి అప్పారావు, , పరిసిన శివ, రాయి రామకృష్ణ, కలవలపల్లి వెంకటేష్, బొడ్డు అప్పలరాజు, కడిగట్ల పెంటయ్య, వట్టి కోళ్ల దొరబాబు, మరపరెడ్డి హరీష్, పులపర్తి వేణు, మెరక చామవరం అర్జున, వంశీ, ఉత్తరకంచి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు



**సామర్లకోట, మేజర్న్యూస్ :** కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని పంచారామాక్షేత్రం కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. తెల్లవారుజాము నుండి రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని కోనేరు జలాశయంలో పుణ్యస్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకుని ఉసిరి చెట్టు వద్ద దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్, కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో భక్తులు దర్శనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు. నూతన వధూవరులు స్వామివారిని అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఆలయాఆవరణలో ఎటువంటి అవాయించిన సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి శ్రీహరి రాజు ఆదేశాల మేరకు సామర్లకోట సిఐ కృష్ణభగవాన్, క్రైమ్ సిఐ అంకబాబుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేశారు.

# విద్యార్థుల్లో విజ్ఞాన వికాసం పెంపొందించడానికి చెకుముకి పరీక్షలు దోహదం




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు చెకుముకి పరీక్షలులో పాల్గొనడం శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి దోహదపడుతుందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామ కృష్ణ ,జె వి వి జిల్లా అధ్యక్షులు కే ఎం ఎం ఆర్ ప్రసాద్ లు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ లో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. మండల స్థాయి పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల నుండి జూనియర్ విభాగంలో పి ఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం విద్యార్థులు పి.అక్షిత కిరణ్, ఎన్ రూపశ్రీ సాయి పల్లవి లు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. అదేవిధంగా సీనియర్ విభాగంలో గవర్నమెంట్ స్కూల్ సామర్లకోట విద్యార్థులు బి నవీన్ ఎస్ యశ్వంత్ ఎం సుమంత్‌లు కైవసం చేసుకు న్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో జూనియర్ విభాగంలో గౌతమి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎం ఎస్ సి యి జి సుబ్బలక్ష్మి, టి సాయి సంజనరత్న కైవసం చేసుకున్నారు. సీనియర్ విభాగంలో ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సామర్లకోటకు చెందిన కే ధ్యానేశ్వరి, బి విజయ ంవర్ధన్ వి సూర్య తేజ టీంలు ప్రథమ స్థానం గెలుపొందారు. వీరిని మెమెంటులతోనూ ప్రశంసాపత్రాలతోనూ జెవివి నాయ కులు అభినందించారు. ఆయా టీమ్లు ఈ నెల 23వ తేదీన జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ప్రసాద్ తెలియజేశారు. అదేవిధంగా మండల స్థాయిలో సీనియర్స్లో ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ వి కే రాయపురం, తృతీయ స్థానం జడ్పీహెచ్ఎస్ నవర సాధించగా, జూనియర్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ చంద్రంపాలెం ద్వితీయ స్థానం, వై ఎ మున్సిపల్ హై స్కూల్ తృతీయ స్థానం సాధించారు. ప్రైవేటు పాఠశాల విభాగంలో సీనియర్స్లో భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వితీయ స్థానం ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ తృతీయ స్థానం సాధించగా, జూనియర్ విభాగంలో ప్రతిభ విద్యానికేతన్ ద్వితీయ స్థానం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తృతీయ స్థానం సాధించినట్లు జెవివి నాయకులు తెలిపారు.

# పిఎంపి అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక



**పెరవలి, మేజర్ న్యూస్ :** పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక నవంబర్ 5వ తేదీ బుధవారం పెరవలిలో జరిగింది.ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా కె వీరభద్రరావు ఎమ్మెస్ ఇవన్టి భద్ర హాస్పిటల్ తణుకును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా ఆగర్తి సూర్య వెంకట కృష్ణారావు, జిల్లా కార్యదర్శిగా కిరణ్ స్వరూప్, పెరవలి మండల అధ్యక్షులుగా నక్కాశేఖర్, ప్రధాన కార్యదర్శిగా షేక్ బాబ్జి, కార్యదర్శిగా కొసన నాగబాబు, ఉపాధ్యక్షులుగా జె సతీష్, సహాయ కార్యదర్శిగా పి సతీష్, ఈసీ మెంబర్లుగా షేక్ వసీమ్, ఎం గణేష్, ఎం కేశవస్వామి, నరసింహరావు,కేతా సూర్యనారాయణ, భూపతి వెంకటపతి, శాంతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కిరాణా దుకాణంలో చోరీ

**– కేసు నమోదు చేసిన పోలీసులు**

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** కిరాణా దుకాణంలో చోరీ చేసినట్లు కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర తెలిపారు.వివరాల్లోకి వెళ్తే స్థానిక రెడ్డప్ప వారి పేట సమీపంలో చోడపనీడి వెంకట రామయ్య కిరాణా వ్యాపారం నిర్వహిస్తున్నాడు.మంగళవారం ఉదయం దుకాణం తెరిచేందుకు వెళ్లేసరికి తాళాలు తీసి ఉండడంతో లోపలకి వెళ్లి చూడగా రూ.70 వేలు మాయం అయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వైభవముగా అయ్యప్ప స్వామి పడిపూజ

**– భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**





**అనపర్తి, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా అనపర్తి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాం గణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా, వైభవ ంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకాలు నిర్వహిం చగా, అనంతరం స్వాములుచే అయ్యప్ప స్వామి అష్టోత్తరం పూజ, గణపతి హెూమం , ఆలయ ప్రాంగణంలో ఉన్నటువం టి దుర్గమ్మ వారికి సామూహిక లక్ష కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వాములకు, పూజ లో పాల్గొన్నటువంటి భక్తులకు అయ్యప్ప స్వామి అన్నదాన భవనం నందు అన్నదానము ఏర్పాటు చేశారు. రాత్రి ఏడు గంటల నుండి వడిసలేరు రాందేవ్ శర్మ ఆధ్వర్యంలో మాల ధారణ చేసుకున్న స్వామిలచే 18 మెట్లకు తాంత్రిక విధానంలో మెట్ల పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎంతో భక్తిశ్రద్ధలతో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి అనపర్తి పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో మాలధారణ వేసుకున్న స్వాములు, భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. స్వామియే శరణమయ్యప్ప అను నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. వచ్చిన భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఎవ్వరికీ ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు నిర్వహించారు.

# మూడు చక్రాల మోటారు వాహనములను మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి కాకినాడ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన వారికి నియోజకవర్గానికి 10 చొప్పున మూడు చక్రాల మోటారు వాహనములను మంజూరుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు/జిల్లా మేనేజర్ ఎ.వై.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడు చక్రాల మోటారు వాహనాల కొరకు అర్హులైన అభ్యర్థులు నేటి నుంచి ఆన్‌లైన్ వెబ్ సైట్ www.apdascac.ap.gov.in ద్వారా నవంబర్ 25వ తేదీ లోపు దరఖాస్తులను చేసుకోవాలని ఆయన తెలిపారు.

మూడు చక్రాల మోటారు వాహనాల కొరకు ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు తెలుపుతూ అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల పైబడి 45 సంవత్సరాల లోపల ఉండవలెను. సదరమ్ ధృవీకరణ పత్రం ప్రకారం కాళ్ళ లో(లోయర్ లింబ్స్)వైకల్యం 70% అంతకంటే ఎక్కువ వైకల్య శాతం. కుటుంబ వార్షిక ఆదాయం గరిష్టంగా రూ.3,00,000/- కంటే ఎక్కువ కాకూడదు. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. అభ్యర్థి గతంలో ప్రభుత్వం, ప్రభుత్వ ఏజెన్సీ/ప్రైవేట్ ఏజెన్సీ లేదా ఇతర ఏదైనా రూపము నుండి మోటారైజ్డ్ వాహనం పొంది ఉండకూడదు. అభ్యర్థి పేరు మీద రెండు/మూడు/ నాలుగు చక్రాల మోటారైజ్డ్ సొంత వాహనం ఉండకూడదు.

సహాయ పరికరం లేకుండా నడవగల వ్యక్తులు అనర్హులు. వేతనం లేదా శాలరీ పొందుతూ వారు కనీసం ఒక సంవత్సరము అనుభవం కలిగి ఉన్నచో సంబంధిత ధృవీకరణ పత్రము జత పరచాలని ఆయన తెలిపారు. దళారులు నమ్మకుండా, మోసపోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. గతంలో చేసిన దరఖాస్తులు పరిగణంలోకి తీసుకోబ డవు (చెల్లవు), ఇప్పుడు క్రొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు/జిల్లా మేనేజర్ ఎ.వై.శ్రీనివాసు తెలిపారు.



# ఏఎస్పీగా ఆర్.సుస్మిత బాధ్యతలు స్వీకారం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏఎస్పీగా సుస్మిత రామనాథన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు డీఎస్పీగా పదవీ బాధ్యతలు నిర్వహించిన డి.ఎస్.పి యు.రవిచంద్ర మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ లోని చింతలపూడి,జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు ఘన స్వాగతం పలికి నూతన ఎస్పీ సుస్మితకు శుభాకాంక్షలు తెలిపారు. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ 1993 మార్చి 4వ తేదీన ఏర్పడింది.ఆనాటి నుండి ఇప్పటివరకు 24 మంది డిఎస్పీలు పనిచేశారు.ఈ పోస్టులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏఎస్పీ పోస్టుకు మంజూరు చేస్తూ ఏఎస్పీగా సుస్మితను నియమించారు.అనంతరం ఏఎస్పీ సుస్మిత సబ్ డివిజన్‌లోని పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి,పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి : ఎమ్మెల్యే ,మేయర్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవడం ద్వారా యువత తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని ఎమ్మెల్యే బడేటి చంటి హితవు పలికారు. అశోక్ నగర్ లోని కే.పి.డి.టి హైస్కూల్ ఆడిటోరియంలో ఎమ్మెల్యే బడేటి చంటి సహకారంతో నియోజకవర్గం యువతీ యువకులకు బుధవారం భారీ జాబ్ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాధికారి జితేందర్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు దిశా నిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. దీనిలో భాగంగా ప్రైవేట్ కంపెనీలను కూడా భాగస్వామ్యం చేస్తూ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్న ఉద్దేశంతో యువత ఉన్నత విద్య అభ్యసించేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు.నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ దాదాపు 19 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముందుకురావడం అభినందనీయ మన్నారు. దాదాపు నియోజకవర్గ



పరిధిలోని 232 మంది యువత వివిధ కొలువులకు ఎంపిక అవ్వడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు వచ్చిన అభ్యర్థులకు ఎమ్మెల్యే బడేటి చంటి భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి కే. ప్రవీణ్, ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డినాగరాజు,నాయకులు నెర్సు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ చతుర్దశి పూజలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** వైకుంఠ చతుర్దశి సందర్భంగా స్థానిక ప్రమోద వనంలో స్వర్గీయ పీవీఆర్కే ప్రసాద్ తనయుడు సంజీవ్ ఆధ్వర్యంలో కార్తీక దామోదర పూజలు, ధాత్రి హోమము ఘనంగా నిర్వహించబ డింది. మధ్వపురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో మద్వమత సంప్రదాయానుసారం ఉసిరి చెట్టు సన్నిధానంలో ఈ విశేష పూజలు శ్రీమతి గోపిక ప్రసాద్ స్వీయ పర్యవేక్షణలో సుమారు మూడున్నర గంటల పాటు నిర్వహించబడింది.కార్తీక మాస విశేషాలు, ధాత్రిహోమము మరియు వనభోజనము తాలుకు మహిమలను శ్రీ సత్యదేవా మందిర వ్యవస్థాపకులు ఆధ్యాత్మికవేత్త డాక్టర్ పరశురామ్ ప్రవచన రూపంలో వివరించారు. ధాత్రి పూజ సందర్భంగా దేవతార్చన మరియు కార్తీక దీపోత్సవాలను భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ అనుగ్రహంతో వైకుంఠ చతుర్దశి సందర్భంగా విశేష పూజలను నిర్వహించడం జరిగిందని ప్రముఖ ఈఎన్‌టి వైద్యులు డాక్టర్ సుసర్ల వెంకటరమణ అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఇంజనీర్ సుసర్ల చలపతి, నందగిరి నంద, పన్యాల బుజ్జి, పిఆర్ కాలేజ్ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ భరతలక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా రుద్రాభిషేక మహోత్సవాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని కాకినాడ న్యూ పోర్ట్ రైల్వే స్టేషన్ ఎదురుగా వెంకటేశ్వర నగర్‌లో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో సువర్ణ జల పాశుపత రుద్రాభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ముఖ్యఅతిథిగా హాజరై రుద్రాభిషేకంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి వనమాడి కొండబాబును ఆలయ ధర్మకర్త వారసులు మల్లవరపు సూరజ్ సత్య కుమార్, వాకచర్ల మల్లేశ్వరరావులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ నాయకులకు ఆలయ ప్రథమ పూజారి సుబ్రహ్మణ్య శివాచార్య శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు గాదె శివరామకృష్ణ, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, మండవల్లి నాగేశ్వరరావు, భారపు రమేష్, సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొండపల్లిని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలి

**– డిపివో చంద్రశేఖర్**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండపల్లి గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చి దిద్దాలని అధికార్లనుజిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ సందర్భంగా అయన బుధవారం విజువల్లి క్లీనింగ్ విలేజ్ అయిన కొండపల్లి గ్రామం సందర్శించారు. సర్పంచ్ జగన్నాధం, డిప్యూటీ ఎంపిడిఓ,విజయ కుమార్, పంచాయతీ కార్యదర్శి హేమశ్రీ, సచివాలయం సిబ్బంది, సీ ఆర్ పి లతో విజువల్లి క్లీనింగ్ గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పారిశుధ్యం, ఎస్ డబ్లయూ పి సీ షెడ్‌నీ ప్రత్యేక అభివృద్ధి కొరకు కొన్ని సలహాలు సూచనలు ఇస్తూ గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

# ఛంఢీహోమంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛంఢీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మత్స్యకారులందరినీ ఆదుకోవాలి

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మంథా తుపాను వల్ల నష్ట పోయిన మత్స్యకారులను ఆధుకోవాలని తుపానుకు ముందు తరువాత వారం రోజులు చేపల వేట లేకుండా ఇబ్బందులు పడ్డ నర్సాపురం, మొగల్తూరు, మండలాలలోని చేపల వేటకు వెళ్లే వృత్తిదారులుకు యాబై కేజిల బియ్య నిత్యావసర సరుకులు అందించారు. అదే వీదంగా జిల్లాలోని అన్ని మండలాలలోని మత్స్యకారులు వారం రోజులు వేట లేకుండా ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే సహాయం వారికి కూడా అంద చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే దిగిపాటి రాజగోపాల్, సిఐటియు నాయకులు జవ్వాది శ్రీనివాస్,ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్లి రామ్మోహన్ రావు, మత్స్య కార్మిక సంఘం నాయకులు తిరుమల శ్రీనివాస్,మత్స్య కార్మిక సంఘం నాయకులు చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని గిరి ప్రదక్షిణ భక్తులకు గొర్లి నాగేశ్వర్రావు మజ్జిగ వితరణ





**శంఖవరం,మేజర్‌న్యూస్ :** వట్ట మాటలు కట్టిపెట్టి గట్టిమేల్ తలపెట్టవోయ్.. అన్న సామాజిక ఉద్యమ మహాకవి గురజాడ అప్పారావు అన్ని మాటలను విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వరరావు నిజం చేస్తున్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ స్ఫూర్తితో పలు సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. ఈ వరవడిలో కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నిండు పౌర్ణమి బుధవారం శ్రీసత్యదేవుని గిరి ప్రదక్షిణ సందర్భంగా సత్యదేవుని రథం వెంట పాదయాత్రగా వచ్చిన వందలాది మంది భక్తులకు శ్రేష్టమైన మజ్జిగను పంపిణీ చేసారు. శంఖవరం మండలం అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానంనకు వెళ్ళే ముఖద్వారం సమీపంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న రెడ్డి వేయింగ్ బ్రిడ్జి ముందు సత్యదేవుని గిరి ప్రదక్షిణ పాదయాత్రికులకు గొర్లి నాగేశ్వరరావు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కార్యదర్శి నల్లల రామకృష్ణ, కాకినాడ జిల్లా పార్లమెంటరీ కమిటి సభ్యులు గౌతు లక్ష్మి సంయుక్తంగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. భక్తులకు ఈ ఇరువురు నేతలు, గొర్లి నాగేశ్వరరావు స్వయంగా పంపిణీ చేశారు. అల్లం, కరివేపాకు, పచ్చిమిర్చి, కొత్తిమీర, నిమ్మరసం, మంచు గడ్డలు కలిపిన చల్లటి మసాలా మజ్జిగను భక్తులు అందరికీ పిలిచి పిలిచి మరీ అందించారు. ఈ మజ్జిగ శిబిరానికి ముందు కొద్ది దూరంలో దాడిశెట్టి నర్సయ్య శ్రీధనలక్ష్మి జ్యూవెలరీ సంస్థ పులిహొర వితరణ శిబిరంలో పులిహొరను పంపిణీ చేయడం, అక్కడ కనీసం తాగునీటి సదుపాయం లేకపోవడంతో గొర్లి నాగేశ్వరరావు మజ్జిగ శిబిరం మంచి ఉపశమనంగా ఉపయోగపడడంతో ఇక్కడ మజ్జిగను సేవించేందుకు భక్తుల తాకిడి పెరిగింది. సత్య రథం ఈ మజ్జిగ శిబిరాన్ని దాటుకుని వెళ్ళిన మధ్యాహ్నం మూడు గంటల సమయం వరకూ నిరాఘాటంగా శ్రేష్టమైన మజ్జిగను పంపిణీ చేశారు. తొలుత రూ.30,000 వ్యయంతో ఈ మజ్జిగ శిబిరాన్ని నిర్వహించాలని తలంచి ప్రణాళికాబద్ధంగా 20 మంది సహాయకుల సభ్యుల బృందంతో ఏర్పాటు చేసాక భక్తుల రద్దీకి అనుగుణంగా భక్తుల దిహార్తి తీర్చడమే ప్రధాన లక్ష్యంతో అదనంగా మజ్జిగను పంపిణీ చేయడంతో వ్యయం అంచనాలను మించింది. ఈ కార్యక్రమాల్లో కాకినాడ జిల్లా టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జనసేన పార్టీ పార్లమెంటరీ కమిటి సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు వేల్పుల నరసింహమూర్తి, మండపం జనసేన నాయకులు పోలం వెంకటరత్నం, చాగంటి అప్పారావు, పరిసిన శివ, రాయి రామకృష్ణ, కలవలపల్లి వెంకటేష్, బొడ్డు అప్పలరాజు, కడిగట్ల పెంటయ్య, వట్టి కోళ్ల దొరబాబు, మరపరెడ్డి హరీష్, పులపర్తి వేణు, మెరకచామవరం అర్జున,వంశీ,ఉత్తరకంచి సత్తిబాబు పాల్గొన్నారు.

# సర్కస్ ఆట కాదు ఒక జీవితం.. ఎమ్మెల్యే నానాజీ

**కాకినాడ రూరల్ , నవంబర్5:** సర్కస్ అనేది మనం చూసేందుకు ఆటగానే కనిపిస్తున్నా అవి కొందరి జీవితాలకు ఉపాధి అని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరావు (నానాజీ) అన్నారు. బుధవారం సాయంత్రం కాకినాడ జేఎన్టీయూ దగ్గర్లో ఉన్న గ్రౌండ్లో బింగో సర్కస్ ప్రదర్శనను ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ఇది ఎంతో కష్టం జాగ్రత్తలతో కూడుకున్నదన్నారు. ఈ ప్రదర్శనను కాకినాడ నగర ప్రజలు తిలకించి వారికి సహకరించాలని నానాజీ కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన నాయకులుఆట్ల సత్యనారాయణ,చోడిశెట్టి శ్రీమన్నారాయణ ,నిర్వాకుడు వజీర్, బింగో సర్కస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు "స్త్రైడ్స్ 2026" పోస్టర్ ఆవిష్కరణ

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రగతి అడ్వాన్స్డ్ టెక్నికల్ హబ్ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ స్థాయి విద్యార్ధుల సాంకేతిక సదస్సు "స్ట్రైడ్స్ 2026 పోస్టర్"ను కళాశాల చైర్మన్ డా పి. కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సాంకేతిక సదస్సును 2025 జనవరి 7,8 మరియు9తేదీలలో నిర్వహిస్తున్నా మని, వీటిలో భాగంగా సివిల్ విభాగం వారి "ఎలెవెర్ 2026", ఇ.ఇ.ఇ విభాగం వారి "ఎక్స్ 2026", మెకానికల్ విభాగం వారి "ఎరుడైట్ 2026", ఇ.సి.ఇ విభాగం వారి "ఇజైవ్ 2026", సి.ఎస్.ఇ విభాగం వారి "ఎప్రొజైన్ 2026", సి.ఎస్.ఎమ్ విభాగం వారి "ఇ-ఆర్టిఫ్యాక్ట్ 2026", సి.ఎస్.డి విభాగం వారి "ఇ-డాటమ్ 2026", సి.ఏ.ఐ విభాగం వారి "ఇ-బిగ్నా 2026", ఐ.టి మరియు సి.ఎస్.సి. విభాగాల వారి "ఎమిట్రిక్స్ 2026" లు నిర్వహిస్తారని తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్ధులలో సాంకేతిక సరిహద్దులను అన్వేషించడం ఫ్రైడ్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, మన దేశ ప్రగతిని ఇనుమడింపచేయడానికి గౌరవ ప్రధానమంత్రి వర్యులు ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ మరియు ఆత్మ నిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ప్రాధాన్యతను విద్యార్ధులలో పెంపొందింపచేయడానికి, ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్కసాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఉపయోగపడతాయని,ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్ధులు అందరూ ఉపయోగించుకుని తమ ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని ఇతర విద్యార్ధులతో పంచుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోడైరక్టర్ మేనేజ్మెంట్ శ్రీ ఎం. వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎమ్. సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డాఎఎ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా? జి. నరేష్, ఫ్రైడ్స్ 2026 కన్వీనర్ శ్రీ జి. సత్యమోహన్ చౌదరి, ఐ.టి. విభాగాధిపతి, డీన్-కెరీర్ డెవలప్మెంట్ సెల్ డాఎఎ ఎం.రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, మరియు విద్యార్థినీ, విద్యార్ధులు పాల్గొన్నారు.







## వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ కమిటీ చైర్మన్‌గా పైడిపాల



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైడిపాల సూరిబాబును వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. నవంబర్ 7న జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం చైర్మన్ సూరిబాబు ఆహ్వాన కమిటీ సభ్యులతో కలిసి జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఆహ్వాన పత్రాలకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ పైడిపాల సూరిబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గ సంబంధించిన ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ కు, వరుపుల సత్య ప్రభకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు, పల్లికొండ భద్రం, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆధ్యాత్మిక ప్రాంగణంలో ఉదయం 6-00 గంటల నుండి విశేష పూజలతో ఆధ్యాత్మిక శోభ సంతరిం చుకుంది. కార్తీక మాసం అందునా కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకం, రుద్రాబి. షేకం, విశేష పూజలు, నీరాజనం మంత్రపుష్పం తదితర కార్య క్రమాలతో ఆదిత్య ప్రాంగణం వేద ఘోషతో మర్మోగినది. ఈ కార్యక్రమంలో ఆదిత్య అధినేతలు డా.నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతలు, డా.ఎన్. సతీష్ రెడ్డి, శృతి రెడ్డి దంపతులు ఆదిత్య కుటుంబ సభ్యులు బంధు మిత్రులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్ధులు పాల్గొన్నారు. సాయంత్రం 7:00 గంటల నుండి పుష్పార్చన, జ్యోతిర్లింగార్చన, నీరాజనం మంత్రపుష్పం ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ,ప్రసాద్ ఆచార్యులు పూజా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో విద్యార్థులు, భక్తులు పాల్గొని అమ్మ దర్శనం చేసుకున్నారు.

## మందేశ్వరునికి వెండి కిరీటం బహుకరణ



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మం డలంలోని మం దపల్లి గ్రామంలో వేం చేసిన మందే శ్వర స్వామి వా రికి ప్రొద్దుటూ రుకు చెందిన చిన్నె శ్రీనివాసరావు అనే భక్తుడు మూడు కేజీల పద్దెనిమిది గ్రాముల వెండి జటాజూటాన్ని(కిరీటం)కార్తీక పౌర్ణమి సందర్భంగా బహుకరించినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి.సురేష్ బాబు తెలిపారు.

ఈ కిరీటాన్నీ గ్రామ పెద్దలు,దేవస్థానం ధర్మకర్తలు,అర్చక స్వాములు, వేద పండితులు సమక్షంలో స్వామి వారికి బహుకరించారు.